www.jananinadam.com

Follow :

జనినినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి అయుధం

తెలుగు దినపత్రిక

గురువారం 19-11-2026 | సంపుటి : 2 సంచిక : 190 | ఆసిఫాబాద్ Asifabad | హైదరాబాద్ Hyderabad | ఎడిటర్ : జాధవ్ రోహిదాష్ Editor: JADAV ROHIDAS | పేజీలు : 04 | వెల: రూ.2.00

Simultaneously published from ,Asifabad, Karimnagar, Adilabad , www.jananinadam.com

అమెరికాలో రాహుల్ గాంధీచేసిన వ్యాఖ్యలపై

కేంద్ర మంత్రుల ఆగ్రహం

అమెరికా పర్యటనలో భారత ప్రజాస్వామ్యం, ఆర్థిక పరిస్థితిపై మాట్లాడిన రాహుల్ గాంధీ

దేశ ప్రతిష్ఠను దిగజార్చేలా మాట్లాడుతున్నారని మండిపడ్డ కేంద్ర మంత్రులు

రాహుల్ పర్యటనల వెనుక ఉన్న స్పాన్సర్లు ఎవరో చెప్పాలని డిమాండ్

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అమెరికా పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు భారత రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపాయి. దేశంలోని ప్రజాస్వామ్య వ్యవస్థలు, పత్రికా స్వేచ్ఛ, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై ఆయన చేసిన విమర్శలను అధికార బీజేపీ తీవ్రంగా ఖండించింది. విదేశీ గడ్డపై భారతదేశ ప్రతిష్టను దెబ్బతీసేందుకు ఆయన ప్రయత్నిస్తున్నారని కేంద్ర మంత్రులు ఆరోపించారు.అమెరికాలోని కొలంబియా యూనివర్శిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో రాహుల్ గాంధీ మాట్లాడుతూ... బీజేపీ, ఆర్ఎన్ఎస్ఎస్ భవిష్యత్తు గురించి ఆలోచించలేవని, వారికి అన్నీ తెలుసని భావిస్తారని విమర్శించారు.

2వ పేజీలో...



"వారు శాస్త్రవేత్తలకు సైన్స్, చరిత్రకారులకు చరిత్ర వివరించగలమని అనుకుంటారు" అని ఆయన ఎద్దేవా చేశారు.

దేశ కాలుష్యంలో 40 శాతానికి

నేనే బాధ్యుడిని..!

పెరుగుతున్న వాహనాలతో వాయు కాలుష్యం తీవ్రం అవుతోందని ఆందోళన

బయో ఫ్యూయల్స్, ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నగడ్కరీ

ఇంధన దిగుమతులు తగ్గించి, దేశీయ ఉత్పత్తిపై దృష్టిసారించాలని సూచన

దేశంలో పెరుగుతున్న వాయు కాలుష్యానికి 40 శాతం మేర రవాణా రంగమే కారణమని, ఆ శాఖా మంత్రిగా దీనికి తానే పూర్తి బాధ్యత వహిస్తున్నారని కేంద్ర రహదారి రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ పేర్కొన్నారు. కాలుష్యాన్ని అరికట్టేందుకు ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగాన్ని వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన 14వ నీబం బయో ఎనర్జీ సదస్సులో గడ్కరీ ప్రసంగించారు.

2వ పేజీలో...





భారీగా తగ్గిన బంగారం ధరలు

ముంబాయి 18: దేశంలో బంగారం భారీగా తగ్గుముఖం పట్టాయి. లక్ష రూపాయలు దిగువకు ఒక తులం బంగారం రావాలని సామాన్యులు కోరుకుంటున్నారు. హైదరాబాద్ బులియన్ మార్కెట్లో ఈరోజు బంగారం ధరలు భారీగా పడిపోయాయి. 24 క్యారెట్ల 10 గ్రా. గోల్డ్ రేట్ రూ.2,780 తగ్గి రూ.1,33,260కి చేరింది. 22 క్యారెట్ల 10 గ్రా. పసిడి ధర రూ.2,550 పడిపోయి రూ.1,22,150 వలుకుతోంది. అటు కేజీ వెండి ధర రూ.1,90,000గా ఉంది. ప్రాంతాన్ని బట్టి ఈ రేట్లలో మార్పులు ఉండవచ్చు. వీటికి 3% జీఎస్టీ అదనం. కాగా 24 క్యారెట్ల 10 గ్రా. గోల్డ్ రేట్ గత 3 రోజుల్లో రూ.4,360 తగ్గింది.

రేవంత్ వల్లే తెలంగాణకు నష్టం,కేటీఆర్



హైదరాబాద్ నవంబరు 18: తెలంగాణ సాగునీటి, తాగునీటి ప్రయోజనాలను దెబ్బతీసేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో మీడియాతో ఆయన మాట్లాడుతూ... నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి దాదాపు 90 టీఎంసీల కృష్ణా నది నీటిని మళ్లించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, ఈ ప్రక్రియకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరోక్ష సహకారం ఉంటోందని కేటీఆర్ పేర్కొన్నారు.ప్రధానమంత్రి మోదీ, ఆంధ్రప్రదేశ్ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీరు వల్ల తెలంగాణ ప్రయోజనాలకు తీవ్ర విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. జల్ జీవన్ మిషన్ పేరుతో ఏపీ చేపడుతున్న నీటి వినియోగానికి కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇస్తోందని మండిపడ్డారు. గతంలో ఆంధ్ర పాలకుల కంటే రేవంత్ రెడ్డి పాలనలోనే రాష్ట్రానికి ఎక్కువ నష్టం జరుగుతోందని అన్నారు.సాగర్ ప్రాజెక్టు వద్ద గత ఏడాది కాలంగా జరుగుతున్న పనులపై తెలంగాణ ప్రభుత్వానికి సమాచారం లేదా? అని కేటీఆర్ ప్రశ్నించారు. ఏపీ నీటి మళ్లింపు యత్నాలను అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకుందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. కృష్ణా నదీ యాజమాన్య బోర్డుకు (కేఆర్ఎంబీ) అధికారికంగా ఏమైనా ఫిర్యాదు చేశారా? అని నిలదీశారు. అలాగే రాష్ట్ర తాగునీటి అవసరాల నిమిత్తం మిగిలిన 40 టీఎంసీల కేటాయింపులను కోరుతూ ప్రభుత్వం వెంటనే కేఆర్ఎంబీకి లేఖ రాయాలని అన్నారు.

తెలంగాణలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా'

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

కోటి కుటుంబాలకు రూ.5 లక్షల ఇందిరమ్మ జీవిత బీమా పథకం

'ప్రస్తుత ప్రభుత్వ బీమా పథకాలన్నీ ఒకే గొడుగు కిందకు

నవంబర్ 19న సిద్దిపేటలో పథకాన్ని ప్రారంభించనున్న సీఎం

అర్హులైన మహిళలందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీకి ఆదేశం

'ప్రస్తుత లబ్ధిదారులకు నష్టం జరగకుండా చూడాలని స్పష్టత

2వ పేజీలో...

తెలంగాణలోని కోటి పేద కుటుంబాలకు రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించేలా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథరాన్ని' విస్తరించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలు అమలు చేస్తున్న అన్ని బీమా పథకాలను ఒకే గొడుగు కిందకు తీసుకువచ్చి, ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం తన నివాసంలో 'ఇందిరమ్మ బీమా', 'ఇందిరమ్మ చీరల పంపిణీ'పై ముఖ్యమంత్రి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం వివిధ శాఖల ద్వారా రూ.2 లక్షల వరకు జీవిత బీమా, రూ. 10 లక్షల వరకు ప్రమాద బీమా సౌకర్యం అందుబాటులో ఉందని అధికారులు ఈ సందర్భంగా సీఎంకు వివరించారు. ఈ పథకాలన్నింటినీ ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకువచ్చి, జీవిత బీమా మొత్తాన్ని రూ. 5 లక్షలకు పెంచాలని ముఖ్యమంత్రి సూచించారు. అయితే, ప్రమాద బీమా ప్రయోజనాలు యథాతథంగా కొనసాగుతాయని, ప్రస్తుత లబ్ధిదారులెవరూనష్టపోకుండా చూడాలని ఆయన స్పష్టం చేశారు.మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న సిద్ధివేటలో నిర్వహించనున్న బహిరంగ సభలో ముఖ్యమంత్రి ఈ పథకం దరఖాస్తుల ప్రక్రియను అధికారికంగా



ఏపీ టన్నెల్ ప్రాజెక్ట్పై తెలంగాణ సర్కార్ ఎందుకు మౌనంగా ఉంది?: కవిత

నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ జలాల వివాదంపై కవిత స్పందన

రేవంత్ రెడ్డి అనుమతితోనే ఈ పనులు జరుగుతున్నాయా అని నేరుగా ప్రశ్న

భారీ నిర్మాణ పనులపై ప్రభుత్వానికి కనీస నిఘా సమాచారం లేదా అని నిలదీత

మౌనంగా ఉందని తెలంగాణ రక్షణ సేన



నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుంచి నీటిని తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టన్నెల్ పనులు చేపట్టినా రేవంత్ ప్రభుత్వం అధ్యక్షురాలు కవిత విమర్శించారు. పొరుగు రాష్ట్రం ఇంత పెద్ద ఎత్తున ప్రాజెక్టు పనులు చేపడుతున్నా రేవంత్ ప్రభుత్వం ప్రభుత్వం ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరి స్తోందని నిలదీశారు. నాగార్జున సాగర్ డెడ్ స్టోరేజీ నుండి అక్రమంగా నీటిని తరలించేందుకు ఏపీ ప్రభుత్వం భారీ టన్నెల్ ప్రాజెక్ట్ చేపట్టినా తెలంగాణ ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదు? అని ప్రశ్నించారు. తెలంగాణ ముఖ్యమంత్రి అనుమతితోనే ఏపీ ప్రభుత్వం ఈ టన్నెల్ ప్రాజెక్టును చేపట్టిందా. అని నిలదీశారు. ఏపీ ప్రభుత్వం ఇంత భారీ ఎత్తున ప్రాజెక్టు పనులు చేస్తున్నా తెలంగాణ ప్రభుత్వానికి కనీస సమాచారం లేదా. అంటూ మండిపడ్డారు.

నిధులు ఇవ్వకుంటే కురుక్షేత్రమే.. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హెచ్చరిక!

కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధుల పంపకాలపై రాజగోపాల్ రెడ్డి తీవ్ర అసంతృప్తి

కొడంగల్, మధిర, మంజూర్నగర్లకే పెద్దపీట వేస్తున్నారని విమర్శ

కొడంగల్కు రూ. 10 వేల కోట్లు కేటాయించారన్న మునుగోడు ఎమ్మెల్యే

ఫ్లోరైడ్ పీడిత మునుగోడుకు రూ.500 కోట్లు కూడా ఇవ్వకపోవడం అన్యాయమని ధ్వజం

సీఎం వాడే భాష సరికాదంటూ మండిపాటు

నిధుల మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సొంత పార్టీ సర్కారుపైనే తీవ్ర అసంతృప్తి స్వరం వినిపిస్తూ కాంగ్రెస్ లో మరోసారి ప్రకంపనలకు తెరలేపారు. నియోజకవర్గాల అభివృద్ధి, మంజూరులో ముఖ్యమంత్రి, మంత్రులు తీవ్రమైన పక్షపాతం చూపుతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. సమస్యలను పరిష్కరించి రావలసిన వాటా నిధులు కేటాయించకపోతే రాబోయే రోజుల్లో సర్కారుతో 'కురుక్షేత్రం' తప్పదని తేల్చిచెప్పారు. మునుగోడులో బుధవారం జరిగిన పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన, పాలన తీరుపై ఘాటు విమర్శలు గుప్పించారు.





2వ పేజీలో...

కుల్గాంలో ఎన్కౌంటర్

ప్రతాబలగాలు,ఉగ్రవాదులమధ్య హోరాహోరీ కాల్పులు

- లష్కరే కమాండర్ లతీఫ్ భట్ కోసం కొనసాగుతున్న గాలింపు

- సోమవారం జరిగిన ఎన్కౌంటర్లో లతీఫ్ సహచరుడు హతం

- నవంబర్ 11న సీఆర్పీఎఫ్ జవాన్లపై దాడి కేసులో వీరి ప్రమేయం

జమ్మూకశ్మీర్:జమ్మూకశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో మరోసారి కాల్పుల మోత మోగింది. ఉగ్రవాదులకు, భద్రతా బలగాలకు మధ్య బుధవారం ఉదయం ఎన్‌కౌంటర్ ప్రారంభమైంది. జమ్మూకశ్మీర్ పోలీసులు, భద్రతా బలగాల సంయుక్త బృందం ఆపరేషన్ నిర్వహిస్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని కశ్మీర్ జోన్ పోలీసులు 'ఎక్స్' వేదికగా ధ్రువీకరించారు. సోమవారం జరిగిన ఎన్‌కౌంటర్ నుంచి తప్పించుకున్న లష్కరే తోయిబా కమాండర్ లతీఫ్ భట్ కోసం భద్రతా బలగాలు ముమ్మరంగా గాలిస్తుండగా

నేడు తీవ్ర తుఫానుగా మారనున్న అక్వాన్

ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా పయనం

ఎల్లుండి తీరం దాటే అవకాశం

కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్ష సూచన

పలు రాష్ట్రాలపై అక్వాన్ తుపాను ప్రభావం

2వ పేజీలో...



విశాఖపట్నం 18: బంగాళాఖాతంలో ఏర్పడిన 'అక్వాన్' తుపాను వేగంగా బలపడుతూ ఆంధ్రప్రదేశ్ తీరం వైపు దూసుకొస్తోంది.

దేశ కాలుష్యంలో 40 శాతానికి

నేనే బాధ్యుడిని..!

మొదటిపేజీ తరువాయి...

"దేశవ్యాప్తంగా అత్యాధునిక రహదారుల నిర్మాణం జరుగుతోంది. మంత్రిగా దేశంలో నెలకొన్న 40 శాతం వాయు కాలుష్యానికి నేనే బాధ్యత వహిస్తున్నాను" అని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఆటోమొబైల్ పరిశ్రమ విలువ రూ. 14 లక్షల కోట్ల నుంచి రూ.22 లక్షల కోట్లకు చేరిందని, జపాన్ను వెనక్కి నెట్టి భారత్ ప్రపంచంలోనే మూడో అతి పెద్ద ఆటో మొబైల్ మార్కెట్ గా అవతరించిందని ఈ సందర్భంగా గుర్తుచేశారు. భారత్ తన బుధన అవసరాల కోసం 87 శాతం మేర దిగుమతులపైనే ఆధారపడుతోందని, ప్రపంచంలోనే మూడో అతి పెద్ద చమురు దిగుమతిదారుగా ఉందని గడ్కరీ తెలిపారు. దిగుమతుల దిగుమతులను తగ్గించి కాలుష్యాన్ని నియంత్రించాలంటే ఇథనాల్, బయోగ్యాస్, హైడ్రోజన్ వంటి ప్రత్యామ్నాయ బుధనాల పై పెట్టుబడులు పెంచడం అనివార్యమని పేర్కొన్నారు.దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు భారీ డిమాండ్ ఉన్నప్పటికీ, ప్రస్తుతం 1.50 లక్షల ఎలక్ట్రిక్ బస్సుల అవసరం ఉంటే.. ఉత్పత్తి సామర్థ్యం కేవలం 7,000 మాత్రమే ఉందని ఆయన వెల్లడించారు. ఢిల్లీ వంటి మహానగరాల్లో కాలుష్య నివారణకు జీవ ఇంధనాలపై నిరంతరం పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. వ్యవసాయ వ్యర్థాలను కాల్చివేయకుండా వాటిని బయోఎనర్జీగా మార్చడం ద్వారా కాలుష్యాన్ని గణనీయంగా తగ్గించవచ్చన్నారు. గోబర్ ధన్ యోజన కింద దేశవ్యాప్తంగా సుమారు 3,000 బయోఎనర్జీ ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. దిగుమతుల తగ్గింపు, వ్యయ నియంత్రణ, కాలుష్య రహిత ఇంధనం, స్వదేశీ ఉత్పత్తి అనే నాలుగు సూత్రాల ఆధారంగా ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఇంధన విధానాన్ని రూపొందించిందని గడ్కరీ స్పష్టం చేశారు.

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన విజయవంతం చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి దామోదర్ రాజనర్సింహ.

సిద్దిపేట 18: నేడు జరిగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి దామోదర్ రాజనర్సింహ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటన లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభోత్సవంతోపాటు అభివృద్ధి, శంకుస్థాపనలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారని మంత్రి వెల్లడించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లా పర్యటనను అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను



ఆదేశించారు.బహిరంగ సభకు భారీగా ప్రజలు తరలిరానున్న నేపథ్యం లో వేదిక ఏర్పాట్లు, కుర్చీలు, తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతరాయ విద్యుత్తు, సౌండ్ సిస్టమ్, మెడికల్ క్యాంపు, అంబులెన్స్ లు , హెలిప్యాడ్,ముఖ్యమంత్రి పాదయాత్ర,వాహన పార్కింగ్ ఏర్పాట్ల పై మంత్రి దామోదర్ రాజనర్సింహ జిల్లా కలెక్టర్, అధికారులతో చర్చించారు.

తెలంగాణలో 'ఇందిరమ్మ కుటుంబ బీమా'..

సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

ఇందిరమ్మ కుటుంబ బీమా అమలుకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

ఎస్ సంజయ్ జాజు

హైదరాబాద్ 18: బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పథకం అమలుపై సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి గ్రామ పంచాయతీతో పాటు అన్ని మున్సిపల్ వార్డుల్లో ప్రత్యేక నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం వివిధ వర్గాలకు అమలవుతున్న బీమా పథకాలను ఇందిరమ్మ కుటుంబ బీమా పరిధిలోకి తీసుకురానున్నట్లు తెలిపారు. నేతన్నలు,గౌడులు, కార్మికులు, మత్స్యకారులకు ప్రస్తుతం అందిస్తున్న రూ.2 లక్షల జీవిత బీమాను ఇందిరమ్మ బీమా పరిధిలోకి తీసుకురావడం ద్వారా రూ.5 లక్షలకు పెంచనున్నట్లు వెల్లడించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా భద్రత కల్పించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి కుటుంబంలోని సభ్యులందరూ పథకంలో నమోదు చేసుకునేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అన్ని ప్రచార మాధ్యమాలను



వినియోగించాలని సూచించారు. పథకం మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ నమోదు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. దాదాపు నెల రోజుల పాటు కొనసాగనున్న నమోదు ప్రక్రియకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని, ఇందుకోసం ప్రత్యేక యాప్ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఆన్లైన్లోనూ దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.

కుల్గాంలో ఎన్కౌంటర్

ద్రతాబలగాలు,ఉగ్రవాదులమధ్య హోరాహోరీ కాల్పులు

మొదటిపేజీ తరువాయి...

ఈ తాజా ఘటన జరిగింది. సోమవారం నాటి ఆపరేషన్లో లతీఫ్ సహచరుడైన ఉమర్ నిసార్ దార్ హతమయ్యాడు. నవంబర్ 11న కుల్గాంలోని అఖ్రాన్లో సీఆర్పీఎఫ్ బలగాలపై జరిగిన దాడిలో లతీఫ్, ఉమర్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ దాడిలో ముగ్గురు జవాన్లు గాయపడ్డారు. దాడికి ముందు రోజు, నవంబర్ 10న వీరిద్దరూ పలు ప్రాంతాల్లో రెక్కీ నిర్వహిస్తున్న దృశ్యాలు సీసీటీవీ ఫుటేజీలో నిక్షిప్తమయ్యాయి. బేకరీలో పనిచేసే ఉమర్, గత ఐదారు నెలలుగా లతీఫ్ భట్కు ఆశ్రయం కల్పిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. దాడి అనంతరం ఉమర్, లష్కరే అనుబంధ సంస్థ అయిన 'ది రెసిస్టెన్స్ ఫ్రంట్' (టీఆర్ఎఫ్)లో చేరినట్లు అధికారులు వెల్లడించారు. సోమవారం ఉమర్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న భద్రతా బలగాలు, మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది అయిన లతీఫ్ కోసం గాలింపును తీవ్రతరం చేశాయి. ఈ క్రమంలోనే బుధవారం ఉదయం ఉగ్రవాదులు తారసపడటంతో ఎదురుకాల్పులు ప్రారంభమయ్యాయి. డీజీపీ, ఐజీపీ వంటి ఉన్నతాధికారులు ఈ ఆపరేషన్ను నిశితంగా పర్యవేక్షిస్తున్నారు.

బస్సులో స్థలం పత్రాలు పోగొట్టుకున్న బాధితుడు... పోలీసులకు ఫిర్యాదు

పెద్దపల్లిప్రతినిధి18: కరీంనగర్ నుండి పెద్దపల్లికి ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో తనకు సంబంధించిన కీలకమైన ప్లాట్ రిజిస్ట్రేషన్ పత్రాలు దారి మధ్యలో పోయాయని పెద్దపల్లి పట్టణానికి చెందిన మహమ్మద్ తాజ్ బాబా తెలిపారు. 5164/2013 నంబరు గల ఈ అసలు పత్రాలు సుమారు ఆరు నెలల క్రితం బస్సు ప్రయాణంలో అదృశ్యమైన ట్లు ఆయన పేర్కొన్నారు. చాలా కాలంగా వెతికినప్ప టికీ వాటి ఆచూకీ లభించకపోవడంతో, ఈ ఘటనపై తగిన విచారణ జరిపి తనకు ఎఫ్ఐఆర్ కాపీ మంజూరు చేయాలని కోరుతూ బుధవారం పెద్దపల్లి సబ్ ఇన్స్పెక్టర్కు లిఖితపూర్వక అర్జీ సమర్పించారు. భవిష్యత్తు లో సదరు పత్రాలు ఎవరికైనా దొరికినా లేదా వాటికి సంబంధించి ఏదైనా సమాచారం తెలిసినా బాధితుడు మహమ్మద్ తాజ్ బాబాను 9705548287 ఫోన్ నంబరులో సంప్రదించాలని ఆయన కోరారు.

నేడు తీవ్ర తుఫానుగా మారనున్న అక్వాన్

మొదటిపేజీ తరువాయి...

సమయంలో గంటకు 120-130 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, గరిష్ఠంగా 145 కిలోమీటర్ల వేగాన్ని కూడా తాకవచ్చని అధికారులు తెలిపారు. నెల్లూరు నుంచి తుని లేదా విశాఖపట్నం సమీప ప్రాంతాల మధ్య తీరం దాటే అవకాశం ఉంది.తుపాను ప్రభావంతో బుధవారం నుంచి కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, నవంబర్ 19, 20 తేదీల్లో కొన్ని చోట్ల 21 సెం.మీ.కి పైగా అత్యంత భారీ వర్షపాతం నమోదయ్యే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం వంటి ఉత్తరాంధ్ర జిల్లాల్లోనూ భారీ వర్షాలు పడవచ్చు. సముద్రం అల్లకల్లోలంగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఇప్పటికే పలు పోర్టుల్లో ప్రమాద హెచ్చరిక సంకేతాలను ఎగురవేశారు. నెల రోజుల వ్యవధిలో రాష్ట్ర తీరాన్ని తాకనున్న మూడో తుపాను కావడంతో అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో అప్రమత్తమైంది. ఈ తుపాను ప్రభావం ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలపై కూడా ఉంటుందని జాతీయ వార్తా సంస్థల కథనాలు పేర్కొన్నాయి. నవంబర్ 20, 21 తేదీల్లో ఛత్తీస్గఢ్లోని దక్షిణ జిల్లాల్లో భారీ వర్షాలు, మధ్యప్రదేశ్లోని 9 జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది.

విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలి

రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద

జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందించడంతో పాటు వారి విద్యా ప్రమాణాలు, హాజరు శాతం, ఏకాగ్రతను పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండలంలో గల మోడల్ స్కూల్లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య, కోటపల్లి మండల తహసీల్దార్ రాఘవేంద్ర, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వరరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ తివారి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యారంగంలో భారీగా పెట్టుబడులు పెట్టడం జరుగుతుందని తెలిపారు. ఉదయం పూట అల్పాహారం తీసుకోకుండా పాఠశాలలకు వచ్చే విద్యార్థులకు సి.ఎం. బ్రేక్ఫాస్ట్ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, పౌష్టికాహారం తీసుకోవడం వల్ల రోజంతా ఉత్సాహంగా చదువుకోవడంతో పాటు క్రీడలు, ఇతర సాంస్కృతిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20 లక్షల మంది విద్యార్థులకు ఈ పథకం ద్వారా ప్రయోజనం చేకూరనుండగా, మంచిర్యాల జిల్లాలో సుమారు 35 వేల మంది విద్యార్థులకు, చెన్నూర్ నియోజకవర్గంలో సుమారు 12 వేల మంది విద్యార్థులకు అల్పాహారం అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు ఎవరూ ఆకలితో పాఠశాలకు రాకూడదనే గొప్ప ఆలోచనతో ముఖ్యమంత్రి ఈ పథకాన్ని ప్రవేశపెట్టారని తెలిపారు. తాను 2009 నుంచి 2014 వరకు పెద్దవల్లి పార్లమెంట్ సభ్యుడిగా ఉన్న సమయంలోనే ఈ ప్రాంతంలో 109 మోడల్ పాఠశాలలు మంజూరయ్యాయని గుర్తుచేశారు. కోటపల్లి మోడల్ స్కూల్లో 301 మంది బాలురు, 237 మంది బాలికలు విద్యనభ్యసిస్తుండటం సంతోషంగా ఉందని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, సిబ్బంది అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు చిన్నతనం నుండి క్రమశిక్షణ, వట్టుదల, కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని, ప్రతి ఒక్కరూ ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని సూచించారు. తాము భవిష్యత్తులో డాక్టర్లు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారులు కావాలనే సంకల్పంతో చదువుకోవాలని, లక్ష్య సాధనకు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని తెలిపారు. పాఠశాల స్థాయిలోనే వ్యక్తిత్వ వికాసం, నాయకత్వ లక్షణాలు, మంచి నడవడిక అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. ప్రస్తుతం పాఠశాలలో మంచి ఫలితాలు సాధిస్తున్నప్పటికీ, సి.ఎం. బ్రేక్ఫాస్ట్ పథకం అమలుతో ఇకపై 100 శాతం ఉత్తీర్ణతతో పాటు అత్యుత్తమ గ్రేడ్లు సాధించే దిశగా విద్యార్థులు కృషి చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులు 100 శాతం డిస్టింక్షన్ ఫలితాలు సాధిస్తే పాఠశాలకు ప్రత్యేక బహుమతి అందజేస్తానని తెలిపారు. మోడల్ స్కూల్లో సుమారు 500 మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భోజనశాల నిర్మాణానికి 40 లక్షల రూపాయలు అవసరమని, ఇందులో 20 లక్షల రూపాయలు జిల్లా కలెక్టర్ ద్వారా, మరో 20 లక్షల రూపాయలు డిఎంఎఫ్టి నిధుల నుండి కేటాయించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ నిధులు



మంజూరు చేస్తున్నామని, ఇప్పటికే డిగ్రీ కళాశాలకు 2 కోట్ల రూపాయలు, ఇంటర్మీడియట్ కళాశాలకు 1.50 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కోటపల్లిలో సుమారు 90 లక్షల రూపాయలతో ఎస్.సి. వసతి గృహ నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ నియోజకవర్గంలోని సోమనపల్లిలో 2 వేల 500 మంది విద్యార్థులకు వసతి సౌకర్యాలతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ను వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థుల వసతి అవసరాలను దృష్టిలో ఉంచుకొని అదనపు వసతి గృహ సీట్ల మంజూరు కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. విద్యార్థులు సంప్రదాయ విద్యతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, వివిధ నైపుణ్యాలను అభ్యసించాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సుమారు 4 వేల కోట్ల రూపాయల వ్యయంతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తుందని తెలిపారు. వీటి ద్వారా విద్యార్థులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు మెరుగుపరచనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలు, గురుకులాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. పాఠశాలల నుండి వచ్చే అవసరాల ప్రతిపాదనలను పరిశీలించి నిధులు మంజూరు



చేయడం జరుగుతుందని, అవసరమైన మరమ్మతులు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాఠశాలలలో ఎలాంటి అదనపు వసతులు అవసరమైనా పూర్తి వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని, ఒకేసారి అన్ని అవసరాలను తెలియజేయడం ద్వారా పనులు పునరావృతం కాకుండా సమగ్రంగా అభివృద్ధి పనులు చేపట్టవచ్చని సూచించారు. అవసరమైన చోట బోర్వెల్స్, మరమ్మతులు, ఇతర సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం బ్రేక్ఫాస్ట్, మధ్యాహ్న భోజనం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం, డైట్, కాస్మెటిక్ ఛార్జీల పెంపు వంటి పలు కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం ఇప్పటికే సగటున 75 శాతానికి పైగా ఉండగా, కొన్ని సందర్భాలలో 80 శాతానికి చేరుతుందని తెలిపారు. ఈ పథకాలతో రానున్న రోజులలో హాజరు శాతం, విద్యా ఫలితాలు మరింత మెరుగుపడతాయని తెలిపారు. విద్యార్థులు మంచి ప్రవర్తన, సానుకూల దృక్పథం, క్రమశిక్షణ, కష్టపడే తత్వాన్ని అలవర్చుకొని తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల అభ్యున్నతికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.అనంతరం మంత్రి, జిల్లా కలెక్టర్ విద్యార్థులతో కలిసి అల్పాహారం స్వీకరించి, ఆహార నాణ్యత, మెనూ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాబ్ గదిని ప్రారంభించారు. చెన్నూర్ మండలం కన్నేపల్లి నుండి సంకారం వరకు 90 లక్షల రూపాయల ఎం.ఆర్.ఆర్. 2024-25 నిధులతో పునరుద్ధరించిన బి.టి. రహదారిని ప్రారంభించారు. సంకారం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల సౌకర్యార్థం పాఠశాలకు బెంచీలను అందజేశారు. విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అవసరమైన వనతులను సమకూర్చాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: జిల్లాలో వానాకాలం ధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు తో కలిసి పౌరసరఫరాలు, వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఈ సీజన్‌కు సంబంధించి 289 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించడం జరిగిందని, పి.సి.ఎన్.ఎ.పి. మార్గదర్శకాల ప్రకారం కొనుగోలు కేంద్రాలలో పూర్తి చేయవలసిన 16 ప్రశ్నలకు సంబంధించి ఇప్పటి వరకు 175 కేంద్రాలలో నమోదు పూర్తయిందని, మిగిలిన కేంద్రాలలోనూ వెంటనే ప్రక్రియ పూర్తి చేసి కొనుగోళ్లకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ సీజన్‌లో జిల్లాలో సుమారు 1 లక్ష 78 వేల 628 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోళ్లు జరుగుతాయని అంచనా వేయగా, గోదాములతో సహా జిల్లాలో మొత్తం 1 లక్ష 74 వేల 550 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం అందుబాటులో ఉందని తెలిపారు. ధాన్యం కొనుగోళ్లకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, ప్యాడీ డ్రైయర్లు, ఆటోమేటెడ్ ప్యాడీ క్లీనర్లు, తేమ శాతం కొలిచే యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, కాలిపర్స్, హస్క్ రిమూవర్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని, ధాన్యం నిల్వలకు తగిన ఏర్పాట్లు ఉన్నాయని తెలిపారు. ధాన్యం మిల్లింగ్ కోసం జిల్లాలో 33 రైస్ మిల్లులను గుర్తించడం జరిగిందని, వీటిలో 14 బాయిల్డ్ రైస్ మిల్లులు, 19 రా రైస్ మిల్లులు ఉన్నాయని, వీటి మొత్తం మిల్లింగ్ సామర్థ్యం 1 లక్ష 46 వేల 750 మెట్రిక్ టన్నులుగా ఉందని తెలిపారు. ఇంకా బ్యాంకు గ్యారంటీలు సమర్పించని రైస్ మిల్లర్లు వెంటనే సమర్పించాలని ఆదేశించారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే యాసంగి సీజన్‌లో వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగును ప్రోత్సహించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం ధరలను నియంత్రణలో ఉంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ సజావుగా జరిగేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల అధికారి వేణుగోపాల్, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, ఎల్‌డిఎం తిరుపతి, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం

నాయకపు గూడ సర్పంచ్ ఏదుల సుమలత శ్రీనివాస్
నాయకుగూడలో 12 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల అందజేత



జననినాదం,తిర్యాణి నవంబరు 18: అర్హులైన పేదలకు సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నాయకపు గూడ సర్పంచ్ ఏదుల సుమలత శ్రీనివాస్ అన్నారు. మండలంలోని నాయకపు గూడ గ్రామపంచాయతీ పరిధిలో 12 మంది లబ్ధిదారులకు ప్రభుత్వం చేయూత పింఛన్లు మంజూరు చేయగా మంగళవారం ఉపసర్పంచ్ కొదురుపాక పవన్ తో కలిసి ఆమె లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్స్ కాపీలను అందజేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, పేద కుటుంబాలకు పింఛన్ల ద్వారా నెలనెలా ఆర్థిక భరోసా కల్పిస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు గుండం కిష్టయ్య, ముత్తే విజయలక్ష్మి, కాటనేని విమల, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చుంచు చంద్రమౌళి, ఏదుల శ్రీనివాస్, అంకతి వెంకటేష్, కనగంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

పి.ఎం. శ్రీ పాఠశాలల అభివృద్ధికి ఉత్తమ విద్యా విధానాలపై అధ్యయనం చేయాలి



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: ప్రధానమంత్రి శ్రీ పాఠశాలల సమగ్ర అభివృద్ధి, నాణ్యమైన విద్యాబోధన, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై అధ్యయనం చేసి అవగాహన పెంపొందించుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లాకు చెందిన 25 మంది పి.ఎం. శ్రీ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సంబంధిత కో-ఆర్డినేటర్లతో కూడిన బృందం ఈ నెల 21వ తేదీ వరకు 4 రోజుల విద్యా అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరు, మైసూరు ప్రాంతాలలోని ప్రముఖ విద్యాసంస్థల సందర్శనకు సంబంధించిన పర్యటన బస్సును జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), ఇన్‌చార్జి జిల్లా విద్యాశాఖ అధికారి పి.చంద్రయ్య తో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధ్యయన పర్యటనలో భాగంగా బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్, రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్, మైసూరులోని రీజినల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎడ్యుకేషన్ తదితర ప్రముఖ విద్యాసంస్థలను బృందం సందర్శిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థలలో అమలవుతున్న ఆధునిక విద్యాబోధనా పద్ధతులు, పాఠశాల నాయకత్వ లక్షణాలు, విద్యా ప్రణాళికలు, వినూత్న బోధనా విధానాలు, విద్యార్థుల సామర్థ్యాల పెంపుదలతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అధ్యయనం చేస్తారని తెలిపారు. విద్యారంగంలో వస్తున్న నూతన మార్పులు, ఆధునిక బోధనా పద్ధతులు, ఉత్తమ పాఠశాల నిర్వహణ విధానాలపై ఉపాధ్యాయులు నిరంతరం అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఈ అధ్యయన పర్యటనలో తెలునుకున్న అంశాలు, పొందిన అనుభవాలు, ఉత్తమ విధానాలను తమ పాఠశాలలలో సమర్థవంతంగా అమలు చేసి, పి.ఎం. శ్రీ పాఠశాలలను ఆదర్శ విద్యాసంస్థలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారులు, పి.ఎం. శ్రీ పాఠశాలల కో-ఆర్డినేటర్లు, 25 మంది ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా దరఖాస్తులు పకడ్బందీగా చేపట్టాలి

రేపు సీఎం చేతుల మీదుగా ప్రారంభం - ఆధార్ ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులే : ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 18: రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి భరోసా కల్పించే విధంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తింపజేస్తుందని, దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను వకడ్బందీగా చేవట్టాలని ఆదేశించారు. బుధవారం హైదరాబాద్‌లోని నచివాలయం నుండి సంబంధిత శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

రేపు ప్రారంభం

ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వథకం ప్రారంభం కానుందని ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ పథకంలో భాగంగా దరఖాస్తుల స్వీకరణ కోసం ఏర్పాట్లు వకడ్బందీగా చేవట్టాలని చొప్పదండి, ప్రతి గ్రామవంచాయతీ, మున్సిపాలిటీలో కౌంటర్లు ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక వనతులు కల్పించాలని సూచించారు.ఆధార్ ఉంటే చాలు - అందరూ అర్హులేఈ పథకానికి తెలంగాణలో పుట్టి, ఆధార్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరూ అర్హులని ప్రధాన కార్యదర్శి స్పష్టం చేశారు.జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె. హరిత, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్‌తో కలిసి హాజరయ్యారు.జిల్లాలో శిబిరాలు ఏర్పాటు చేస్తాం కలెక్టర్ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కోసం దరఖాస్తులు స్వీకరించేందుకు శిబిరాలను నిర్వహించి, ప్రజలకు టామ్ టామ్ ద్వారా తెలియజేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు ప్రక్రియను నోడల్ అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకుంటామని, ప్రతి కుటుంబం దరఖాస్తు చేసుకునేలా దృష్టి సారిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: జిల్లాలో చేపడుతున్న భూముల రీసర్వే ప్రక్రియను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండలం మద్దికల్ గ్రామాన్ని తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్, ఉపసర్పంచ్ లతో కలిసి సందర్శించి రీసర్వే పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో సందర్శించి పనుల నిర్వహణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భవిష్యత్తులో భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు తలెత్తకుండా ప్రభుత్వం సమర్థవంతంగా అమలు చేస్తుందని తెలిపారు. రైతులు రీసర్వే ప్రక్రియకు సహకరిస్తుండటం సంతోషంగా ఉందని తెలిపారు. పనుల నిర్వహణకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని అంకుశాపూర్ గ్రామంలో నిర్వహించిన రీసర్వే గ్రామసభలో తహసిల్దార్‌తో కలిసి హాజరయ్యారు. గ్రామసభలో రీసర్వే ప్రక్రియకు సంబంధించిన అంశాలను పరిశీలించి, రైతుల భాగస్వామ్యంతో పనులను సమర్థవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అనంతరం జైపూర్ మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రీసర్వే ప్రక్రియ, కోర్టు కేసులు, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 76, జి.ఓ. ఎం.ఎస్. నంబర్ 59, ఎస్.ఐ.ఆర్. ప్రక్రియ, భూ భారతి పైళ్లు, మీ- సేవ ద్వారా జారీ చేయవలసిన సర్టిఫికెట్ల పెండింగ్పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిబంధనల ప్రకారం పనులు చేపట్టాలని, పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సేవలు అందించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

దళిత నాయకుడు సురేష్‌పై దాడి చేసిన

వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కిర్మిల వినోద్ డిమాండ్




జననినాదం,ఆసిఫాబాద్‌జిల్లా ప్రతినిధి నవంబరు 18: దళిత నాయకుడు చాపిడి సురేష్‌పై దాడి చేసి గాయపరిచిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కిర్మిల వినోద్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఆసిఫాబాద్ మండలం సాలెగూడ గ్రామంలో చాపిడి సురేష్ ఇంటి ముందు నిర్మించిన మురికి కాలువపై ప్రజలు నడిచేందుకు వీలుగా బిళ్లలు ఏర్పాటు చేయాలని గ్రామ సర్పంచ్‌ను కోరినందుకు, సర్పంచ్ అనుచరుడైన బామ్మే రాజారాం అనే వ్యక్తి కులం పేరుతో దూషిస్తూ మంగళవారం సురేష్‌పై దాడి చేసినట్లు వినోద్ ఆరోపించారు. ఈ దాడిలో సురేష్ ఎడమ చెంప, చెవికి తీవ్ర వాపు వచ్చిందని తెలిపారు.గ్రామంలో జరుగుతున్న సమస్యలను ప్రశ్నించినందుకు ఓ నిరుపేద దళిత నాయకుడిపై విచక్షణారహితంగా దాడి చేయడం దారుణమని అన్నారు. సురేష్ ఏదైనా తప్పు చేసి ఉంటే పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలి తప్ప, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడి చేయడం సరికాదన్నారు. ఈ ఘటనపై పోలీసు అధికారులు వెంటనే స్పందించి నిందితుడిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి బాధితుడికి న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు పార్టీ నాయకులతో కలిసి బుధవారం ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు.అక్రమాలను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తారా..టీఆర్ఎస్ అభ్యర్థి కావేటి సబితా మనోహర్ ప్రశ్నముఠికి కాలువ నిర్మాణంలో జరిగిన అక్రమాలను ప్రశ్నిస్తే దాడులు చేయిస్తారా? ఇదేనా ఇక్కడి న్యాయమని తెలంగాణ రక్షణ సేన పార్టీ సిర్పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కావేటి సబితా మనోహర్ ప్రశ్నించారు. బాధితుడు చాపిడి సురేష్ తరఫున ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వచ్చిన సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడారు. దళిత నాయకులు ప్రజాప్రతినిధులు చేపడుతున్న పనుల్లో అక్రమాలు జరిగితే ప్రశ్నించకూడదా అని ఆమె నిలదీశారు. ప్రభుత్వ నిధులతో చేపట్టే పనుల్లో అవకతవకలు జరిగినట్లు అనుమానం వస్తే తెలంగాణ రక్షణ సేన నాయకులు తప్పకుండా ప్రశ్నిస్తారని స్పష్టం చేశారు. దాడులు, బెదిరింపులతో తమ మనోధైర్యాన్ని దెబ్బతీయలేరని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావేటి మనోహర్, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ అశోక్, జిల్లా సహాయ కార్యదర్శులు పెండోర్ ధార్ము, మాచర్ల శ్రీనివాస్, సాయి, ఆదివాసీ సంఘం టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కొట్నాక కిషన్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దుర్గం శ్యామ్‌రావు, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నగేష్, నాయకులు అరుణ్, తిరువతి, మహిళా నాయకురాలు లలిత, సురేష్, సిరాజ్, మొండి, శ్రీనివాస్, అబ్బు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి రూ.కోటి బీమా


యూనియన్ బ్యాంకు ద్వారా భార్య, తల్లికి చెక్కు అందజేత



జననినాదం,బెల్లంపల్లి 18:రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి యూనియన్ బ్యాంకు రూ.కోటి బీమా పరిహారం అందజేసింది. బెల్లంపల్లి స్టేషన్ రోడ్ కాలనీకి చెందిన పులి మూర్తి కాసిపేట గనిలో జనరల్ మజ్దూర్‌గా పనిచేసేవారు. గత ఏడాది లక్సెట్టిపేట సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతి చెందారు. ఆయనకు బెల్లంపల్లి యూనియన్ బ్యాంకులో జీతం ఖాతా ఉండటంతో బీమా సదుపాయం కింద పరిహారం మంజూరైంది. బుధవారం బ్యాంకులో నిర్వహించిన కార్యక్రమంలో హైదరాబాద్ చీఫ్ జనరల్ మేనేజర్ రవీంద్రబాబు, కరీంనగర్ డీజీఎం నటరాజన్, బెల్లంపల్లి శాఖ మేనేజర్ చందన్ కుమార్ మృతుడి నామినీలైన భార్య పులి జోత్స్న, తల్లి అనసూర్యకు రూ.కోటి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రవీంద్రబాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బీమా సదుపాయం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమాతో ఆర్థిక భరోసా

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: రాష్ట్రంలోని ప్రతి అర్హత కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ కుటుంబంలో సంపాదించే వ్యక్తి ఆకస్మికంగా మరణించినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురి కాకుండా 5 లక్షల రూపాయల జీవిత బీమా రక్షణ కల్పించడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. పథకం క్రింద ప్రతి కుటుంబంలో 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సంపాదించే ఒక వ్యక్తిని బీమా పరిధిలోకి తీసుకోవాలని, కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది సంపాదిస్తున్నట్లయితే ఎవరిని బీమా పరిధిలోకి తీసుకోవాలనేది కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే అవకాశం కల్పించాలని తెలిపారు. కుల, మత, ఆదాయ భేదాలు లేకుండా అర్హులైన కుటుంబాలకు పథకం ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరించనున్నందున లబ్ధిదారులపై ఎలాంటి ఆర్థిక భారం ఉండదని తెలిపారు. నమోదు ప్రక్రియలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, వార్డుల వారీగా ప్రత్యేక సహాయక నమోదు శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రేషన్ కార్డుల వివరాల ఆధారంగా కుటుంబాలను గుర్తించడంతో పాటు, రేషన్ కార్డులలో పేర్లు లేని వారు, రేషన్ కార్డులు లేని కుటుంబాలకు కూడా ప్రత్యేక దరఖాస్తు విధానం ద్వారా నమోదు అవకాశం కల్పించాలని సూచించారు. బీమా పొందే వ్యక్తి వివరాలు, ఆధార్ ఆధారిత పుట్టిన తేదీ, కుటుంబ సభ్యులు, నామినీల వివరాలను తప్పులు లేకుండా నమోదు చేయాలని, ఒకరి కంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకునే అవకాశం ఉన్నందున వారికి అందే వాటాలను స్పష్టంగా నమోదు చేయాలని తెలిపారు. మీ సేవ కేంద్రాల ద్వారా దరఖాస్తుల నమోదు, అవసరమైన సేవలు అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ మంచిర్యాల జిల్లాలో పథకం అమలుకు జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ను నోడల్ అధికారిగా నియమించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పట్టణ ప్రాంతాలలో మున్సిపాలిటీల ఆధ్వర్యంలో నమోదు ప్రక్రియ చేపట్టడం జరుగుతుందని వివరించారు. పథకం విజయవంతంగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తామని, మండల స్థాయి అధికారులు, వార్డు అధికారులకు ప్రభుత్వం నిర్దేశించిన ఎస్ఓపిపై శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. నమోదు ప్రక్రియను సులభతరం చేసేందుకు మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపాలిటీలకు ప్రత్యేక లాగిన్ సదుపాయం కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రతి నమోదు శిబిరంలో ఇంటర్నెట్ కనెక్షన్, ప్రింటర్, స్కానర్ వంటి అవసరమైన సాంకేతిక సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 2 గ్రామాలు మినహా మిగిలిన అన్ని గ్రామాలలో శిబిరాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన 2 గ్రామాలలో ముందుగా నింపిన దరఖాస్తు ఫారాలను శిబిరాలలో అందుబాటులో ఉంచడం జరుగుతుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ సిబ్బంది, మున్సిపల్ అధికారులు, సంబంధిత శాఖల సమన్వయంతో ప్రతి అర్హత కుటుంబానికి పథకంపై అవగాహన కల్పించి, ఎవరూ మిగిలిపోకుండా నమోదు ప్రక్రియను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ జేఏసీ రిలే దీక్షలకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సంఘీభావం

సాయంత్రంలోగా సంబంధిత సర్క్యులర్ జారీకి హామీ



కరీంనగర్: నవంబర్ 18 : శాతవాహన యూనివర్సిటీ ప్రధాన గేటు ఎదుట గత ఐదు రోజులుగా విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం రిలే దీక్షలు చేస్తున్న శాతవాహన యూనివర్సిటీ జేఏసీ నాయకులకు చొప్పదండి ఎమ్మెల్యే, కరీంనగర్ డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి సంబంధించి హయ్యర్ ఎడ్యుకేషన్ చైర్మన్ బాలకృష్ణారెడ్డితో మాట్లాడినట్లు తెలిపారు. లాసెట్, పీజీ సెట్‌కు సంబంధించిన అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, ఈరోజు సాయంత్రం లోగా శాతవాహన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్‌కు సర్క్యులర్ జారీ చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు.విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మేడిపల్లి సత్యం హామీ ఇవ్వడంతో జేఏసీ నాయకులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు లింగంపల్లి మహేష్, ఎన్టీఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్, యోగి, మణిచరణ్, రాణి, మమత, దివ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

వర్షపు నీటి సంరక్షణ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య



జననినాదం,మంచిర్యాల ప్రతినిధి నవంబరు 18: వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు దోహదపడేలా చేపట్టిన రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ పరిధిలో, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్మిస్తున్న రూఫ్ టాప్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణ పనులు, మండలంలోని సర్వాయిపేట గ్రామ పంచాయతీలో వి బి జి రామ్ జి పథకం క్రింద చేపడుతున్న పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల పంచాయతీ అధికారి లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ నీటి పొదుపు, వర్షపు నీటి సంరక్షణ పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పనులలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, వర్షవు నీటిని సమర్థవంతంగా సంరక్షించే విధంగా నిర్మాణాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మండలంలో వి బి జి రామ్ జి పథకంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను సమర్థవంతంగా చేవట్టి నిర్ణిత గడువులోగా పూర్తి చేసే విధంగా అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, టెక్నికల్ అసిస్టెంట్, మేట్లు, సర్పంచ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అక్రమాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదు...

నిధుల దుర్వినియోగంపై కలెక్టర్ కె.హరిత ఆకస్మిక తనిఖీలు



జననినాదం,కెరమెరి,సిర్పూర్(యు),నవంబరు 18: వి.బి.జి. రామ్ జీ పథకంలో నిధుల దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ కె.హరిత హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు.కెరమెరి మండల కేంద్రంలో వి.బి.జి. రామ్ జీ పథకం నిధుల దుర్వినియోగంపై ఫిర్యాదులు అందడంతో బుధవారం కలెక్టర్ మండలంలోని వరిష్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పథకానికి సంబంధించిన రికార్డులు, ఎం.బి. బుక్కులను క్షుణ్ణంగా పరిశీలించారు.పథకంలో పనులు చేపట్టకపోయినా, కూలీలు పనులకు హాజరుకాకపోయినా హాజరైనట్లు నమోదు చేసి నిధులు స్వాహా చేసినట్లు ఫిర్యాదులు అందాయని కలెక్టర్ తెలిపారు. సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు, కంప్యూటర్ ఆపరేటర్లు, ఇతర సిబ్బంది పాత్రపై విచారణ చేవట్టారు. రికార్డుల వరిశీలనలో నిధుల దుర్వినియోగం జరిగినట్లు గుర్తించడంతో సంబంధిత సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత పాటించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని అధికారులకు సూచించారు.ఈ తనిఖీలో ఎంపిడిఓ సాయిరాం గౌడ్, సర్పంచ్ పెందూర్ ఆనంద్ రావు, ఎపివో మల్లయ్య, పంచాయతీ కార్యదర్శి ఇర్ఫాన్, ఈసి ఆఖ్యానాయక్,, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు అమరుల త్యాగాలు చిరస్మరణీయం...ఎస్పీ నితికా పంత్.

వ్యాసరచన పోటీల విజేతలకు ఎస్పీ చేతుల మీదుగా బహుమతుల ప్రదానం...



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి నవంబరు 18: పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు ఎస్పీ నితికా పంత్ బహుమతులు ప్రదానం చేశారు. పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. దేశ రక్షణ కోసం విధులు నిర్వహిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు, సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. వారి త్యాగాలను భావితరాలకు తెలియజేయడంతో పాటు విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను పెంపొందించడమే ఇలాంటి కార్యక్రమాల ప్రధాన ఉద్దేశమని తెలిపారు. వ్యాసరచన పోటీలు విద్యార్థుల్లో ఆలోచనా శక్తి, సృజనాత్మకత, రచనా నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడతాయని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి సృజనాత్మక పోటీల్లోనూ చురుకుగా పాల్గొని తమలోని ప్రతిభను వెలికితీయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ బీమా దరఖాస్తులు పారదర్శకంగా నమోదు చేయాలి

రేషన్ కార్డు లేని వారికి కూడా పథకం వర్తిస్తుంది - జిల్లా కలెక్టర్ కె. హరిత



జననినాదం,ఆసిఫాబాద్జిల్లా ప్రతినిధి నవంబరు 18: జిల్లాలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం కింద దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టి, ఆన్‌లైన్‌లో పారదర్శకంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు.బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు యువరాజ్ మర్మాట్, ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరిలతో కలిసి ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ రెవెన్యూ డివిజన్ వరిధిలోని తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు, డాటా ఎంట్రీ ఆపరేటర్లకు దరఖాస్తుల స్వీకరణ, ఆన్‌లైన్ నమోదు, కౌంటర్ల ఏర్పాటు అంశాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.సీఎం చేతుల మీదుగా ప్రారంభం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమవుతున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు కోసం జిల్లాలో అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.దరఖాస్తు ఫారాన్ని ఎలాంటి తప్పులు లేకుండా పూరించాలని సూచించారు. రేషన్ కార్డు కలిగిన వారితో పాటు, రేషన్ కార్డు లేని వారికి కూడా ఈ పథకం వర్తిస్తుందని స్పష్టం చేశారు.

18 నుంచి 59 ఏళ్ల వారికి బీమా

ఈ పథకం ద్వారా కుటుంబంలోని 18 నుంచి 59 సంవత్సరాల వరకు వయసు ఉన్న వ్యక్తి బీమా వ్యక్తిగా ప్రతిపాదించబడతారని తెలిపారు. బీమా పొందే వ్యక్తి స్వయంగా దరఖాస్తుపై సంతకం చేసి, నామినీ వివరాలను తెలియజేసి స్వయంగా అందించాలని చెప్పారు.పంచాయతీ కార్యదర్శులు, ఐకేపీ సీసీలు కౌంటర్లు ఏర్పాటు చేసి, దరఖాస్తులు స్వీకరించి, ఆన్‌లైన్ పోర్టల్‌లో వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు.కౌంటర్లలో సౌకర్యాలు కల్పించాలి.ఈ పథకం ద్వారా కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని తెలిపారు. గ్రామపంచాయతీలు, మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన కౌంటర్ల ప్రదేశాలను టామ్ టామ్ ద్వారా ప్రజలకు తెలియజేయాలని చెప్పారు.కౌంటర్లలో కంప్యూటర్, ప్రింటర్ ఏర్పాటు చేయాలని, షామియానా, కుర్చీలు, తాగునీటి వసతి కల్పించాలని, ఈ ప్రక్రియను జిల్లాలో పకడ్బందీగా చేపట్టాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి గురువయ్య, జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



వ్యాధులపై నిర్లక్ష్యం వద్దు.. ముందస్తు పరీక్షలే మేలు

గ్రామీణులు ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండాలి

రొంపల్లి డాక్టర్ పల్లవి



జననినాదం,తిర్యాణి నవంబరు 18: అనారోగ్యం ముదిరిన తర్వాత ఆసుపత్రులకు పరుగులు పెట్టడం కంటే ముందుగానే వ్యాధులను గుర్తించి చికిత్స తీసుకోవడం మేలని రొంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పల్లవి (డీడీఓ) అన్నారు. గుండాల ఆరోగ్య ఉప కేంద్రంలో బుధవారం నిర్వహించిన సమగ్ర ఆరోగ్య కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్య సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గర్భిణులు క్రమం తప్పకుండా పరీక్షలు చేయించుకోవాలని, పోషకాహారంపై శ్రద్ధ చూపాలన్నారు. చిన్నారులకు నిర్ణీత సమయంలో టీకాలు వేయించాలని తెలిపారు. ఈ సందర్భంగా జనరల్ ఓపీ, గర్భిణులకు ఏఎన్‌సీ పరీక్షలు, చిన్నారులకు టీకాలు, రక్తపోటు, మధుమేహం వంటి అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షలు నిర్వహించారు. వ్యాధుల బారిన పడకుండా ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈఓ వీరేశం, ఎంఎల్‌హెచ్‌పీ అనుషా, ఏఎన్‌ఎం భారతి, పీఎం జన్మన్ బృందం, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

తాండూర్ కస్తూరిబాలో న్యాయమూర్తి తనిఖీ

పప్పుల నాణ్యతపై అసంతృప్తి.. ప్రొవిజన్ సరఫరా జాప్యంపై ఆరా



తాండూర్18: బెల్లంపల్లి కోర్టు న్యాయమూర్తి శ్రాంతి సోని తాండూర్ కస్తూరిబా బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించడంతో పాటు వంటగదిని సందర్శించి భోజన ఏర్పాట్లు, ప్రొవిజన్ సరఫరా వివరాలను తెలుసుకున్నారు. విద్యార్థినులతో నేరుగా మాట్లాడి వారికి అందిస్తున్న భోజనం నాణ్యతపై ఆరా తీశారు.వంటల్లో ఉపయోగిస్తున్న పప్పుల నాణ్యత సరిగా ఉండటం లేదని విద్యార్థినులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు. అలాగే ప్రొవిజన్ సరఫరాలో జాప్యం వల్ల పాఠశాల నిర్వహణలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వివరించారు. విద్యార్థినులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు, సరుకుల సరఫరాలో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ ఓ జే.కవిత,సీనియర్ న్యాయవాదులు జి.కె.ఎన్. ఠాకూర్,ఎల్. రమ్య,ఏ. శివకుమార్,ఎం. శ్రీనివాస్,జూనియర్ న్యాయవాదులు గౌతమి, ఎన్. సంగీత, ఉమారాణి, డీ ఎల్ ఎస్ లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

బద్ధిపల్లిలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కొత్తపల్లి మండలం ప్రతినిధి 18: బద్ధిపల్లి గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ తాండ్ర శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మంగళరపు కొమురయ్య, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పు రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు. రైతులు తమ ధాన్యాన్ని మధ్యవర్తులకు అమ్ముకుండా, ప్రభుత్వ మద్దతు ధరకు కొనుగోలు కేంద్రంలోనే అమ్ముకోవాలని సర్పంచ్ శ్రీనివాస్ సూచించారు.